నేటి దినపత్రిక
# సూర్య
శనివారం 03 ఫిబ్రవరి 2024
పేజీలు 8
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు


# అభివృద్ధి కావాలా...? అరాచకం కావాలా...? మీరే ఆలోచించండి

-ఎంపీ ఆదాల

- సంక్షేమం, అభివృద్ధిని గమనించి నిర్ణయం తీసుకోండి

-బాబు జగజీవన్ రామ్ నగర్ లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

- 23వ డివిజన్ అభివృద్ధికి రూ. 9.70 కోట్లు నిధులు

-బాబు జగజీవన్ రామ్ నగర్ అభివృద్ధికి కోటి రూపాయలు నిధులు మంజూరు

- కార్పొరేటర్ సొంత నిధులతో ఏర్పాటు చేసిన దోమల ఫాగింగ్ మిషను ప్రారంభించిన ఎంపీ





**నెల్లూరు రూరల్ మేజర్ న్యూస్.....** అవినీతి రహిత సంక్షేమం, అన్ని రంగాలలో సమాన అభివృద్ధిని అందించే వ్యక్తులు కావాలా..?? అవినీతి, అక్రమాలు, అరాచకాలు, దౌర్జన్యాలను పెంచి పోషించే వ్యక్తులు కావాలో..?? ప్రజలు ఒక్కసారి ఆలోచించి మంచి నిర్ణయం తీసుకోవాల్సిన పరిస్థితులు ఎంతో అవసరమని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు రూరల్ ఇన్చార్జ్ ఆదాల ప్రభాకర్ రెడ్డి సూచించారు. 8 మాసాల కాలంలో రూ.150 కోట్లకు పైబడి అభివృద్ధి నిర్మాణ పనులకు నిధులు తీసుకొచ్చిన అభివృద్ధిని ఆకాంక్షించే వ్యక్తి కావాలా...? లేక నాలుగున్నర సంవత్సరాల కాలంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో అరాచకాలు, దౌర్జన్యాలు, అక్రమాలను దినదిన ప్రవర్ధమానం చేసే వ్యక్తి కావాలో నెల్లూరు రూరల్ నియోజకవర్గం ప్రజలు మంచి మనసుతో ఆలోచించాలని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి సూచించారు. నాలుగున్నర సంవత్సరాల కాలంలో తాను ఆరు నెలల కాలంలో చేసిన అభివృద్ధిలో పాతిక భాగం కూడా అభివృద్ధి చేయలేదని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి తెలిపారు. నెల్లూరు రూరల్ అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వ, పార్లమెంటు, కార్పొరేషన్, జడ్పీ, ఇతరత్రా విభాగాల నుంచి అధిక సంఖ్యలో నిధులు తీసుకొచ్చి రూరల్ నియోజకవర్గం ముందుకు తీసుకెళ్తున్నానని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి చెప్పారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 23వ మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్ పరిధిలోని బాబు జగజీవన్ రామ్ నగర్ లో పలు అభివృద్ధి నిర్మాణ పనులకు నెల్లూరు పార్లమెంట్ సభ్యులు ఇన్చార్జ్ ఆదాల ప్రభాకర్ రెడ్డి శుక్రవారం శంకుస్థాపన చేశారు. బాబు జగజీవన్ రామ్ నగర్లో నూతనంగా నిర్మించనున్న సిసి రోడ్లు, సైడ్ డ్రైన్స్

మిగతా 2లో

## వైకాపా సిటీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఖలీల్ అహ్మద్

### ఫలించిన అనిల్ వ్యూహం



**నెల్లూరు, మేజర్ న్యూస్** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు సిటీ అభ్యర్థిగా ప్రస్తుత డిప్యూటీ మేయర్ ఖలీల్ అహ్మద్ పేరు వెల్లడించారు. దీంతో సిటీలో ఉత్కంఠ వీడింది. ముందుగా వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి, నుడా చైర్మన్ ముక్కల ద్వారకనాథ్ పేర్లు వినిపించాయి. అయితే అనుహరితలో ఖలీల్ అహ్మద్ పేరు ఖరారు కావడం చర్చనీయాంశంగా మారింది. ఖలీల్ అహ్మద్ రెండు దఫాలుగా

మిగతా 2లో

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి



### -వైసీపీ సిటీ అధ్యక్షులు సన్నపురెడ్డి

**నెల్లూరు కలెక్టరేట్ (మేజర్ న్యూస్)** నెల్లూరు నగర వైఎస్సార్సీపీ అధ్యక్షులుగా పార్టీ తనపై పెట్టిన నమ్మకంతో మరింత బాధ్యతతో పార్టీ బలోపేతానికి కృషి చేయడం జరుగుతుందని నెల్లూరు నగర వైఎస్ఆర్సిపి నూతన అధ్యక్షులుగా నియమించబడిన రాష్ట్ర ఎడిబుల్ ఆయిల్స్ ఓనర్స్ అండ్ డీలర్స్ అధ్యక్షులు సన్నపురెడ్డి పెంచల్ రెడ్డి స్పష్టం పేర్కొన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పెద్దలు తనపై ఉంచిన నమ్మకానికి అనుగుణంగా నిరంతరం పార్టీ అభివృద్ధి

మిగతా 2లో




## అభివృద్ధి కావాలా...? అరాచకం కావాలా...? మీరే ఆలోచించండి

నిర్మాణ పనులకు ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేయడం జరిగింది. 23వ డివిజన్ కార్పొరేటర్ ఒరిస్సా శ్రీనివాసులురెడ్డి అధ్యక్షుడు జరిగిన కార్యక్రమంలో స్థానిక ప్రజలను ఉద్దేశించి ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి ప్రసంగిస్తూ 23వ డివిజన్ అభివృద్ధి నిర్మాణ పనులకు ఇప్పుడు వరకు 9 కోట్ల 70లక్షల రూపాయల నిధులు ఇవ్వడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా బాబు జగ్జీవన్ రామ్ నగర్ అభివృద్ధి నిర్మాణ పనులకు కోటి రూపాయల నిధులను మంజూరు చేస్తున్నామని ఈనెల ద్వారా చేపట్టే అభివృద్ధి నిర్మాణ పనులను 20-25రోజుల్లో పూర్తిచేసే విధంగా సంబంధిత అధికారులు, కాంట్రాక్టులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి తెలిపారు. అనంతరం స్థానిక కార్పొరేటర్ ఒరిస్సా శ్రీనివాసులురెడ్డి డివిజన్లోని ప్రజల శ్రేయస్సుకోసం సొంత నిధులతో ఏర్పాటుచేసిన దోమల ఫాగింగ్ మిషన్ ను ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి, నగర మేరు పొట్లూరు ప్రవంతి జయవర్ధన్, విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, ఏఎంసి చైర్మన్ పేర్నాటి కోటేశ్వరరెడ్డి, క్లస్టర్ రెండు అధ్యక్షులు పాతపాటి పుల్లారెడ్డి తదితరుల చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగర మేయర్ పొట్లూరు ప్రవంతి జయవర్ధన్, నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, నెల్లూరు ఏఎంసి చైర్మన్ పేర్నాటి కోటేశ్వర్ రెడ్డి, రైల్వే బోర్డు సభ్యులు స్వర్ణ వెంకయ్య, క్లస్టరు రెండు అధ్యక్షులు పాతపాటి పుల్లారెడ్డి, కార్పొరేటర్స్ మూలే విజయభాస్కర్ రెడ్డి, నూనె మల్లికార్జున యాదవ్, స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు పాముూరు సుధాకర్ రెడ్డి, బెల్లంకొండ వెంకయ్య, ఏ పెంచలయ్య, భూదేవమ్మ, సుశీలమ్మ, పి సుధాకర్, ప్రసాద్, వేమిరెడ్డి మల్లికార్జున్ రెడ్డి, వై మల్లికార్జున్ రెడ్డి, వేలూరు శంకర్ రెడ్డి, పార్టీ రాష్ట్ర నాయకులు సిహెచ్ హరిబాబు యాదవ్, పి పద్మజ యాదవ్, జిల్లా వైఎస్ఆర్సిపి యూత్ అధ్యక్షులు మంగళపూడి శ్రీకాంత్ రెడ్డి, యేసు నాయుడు, మండల జెసిఎస్ అధ్యక్షులు మొయిల్లా సురేష్ రెడ్డి, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు పాలకీర్తి రవికుమార్, జడ్పిటిసి సభ్యులు మల్లు సుధాకర్ రెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ ఒట్టూరు సుధాకర్ యాదవ్, పార్టీ సీనియర్ నాయకులు కోదూరు కమలాకర్ రెడ్డి, లేబూరు పరమేశ్వర రెడ్డి, ఐరెడ్డి సుబ్బారెడ్డి, రొంపిచర్ల సుబ్బారెడ్డి, బోయల ఆది రెడ్డి, ఉడత మురళీ యాదవ్, నీళ్ల సునీల్ యాదవ్, సురేందర్ రెడ్డి, చిట్టమూరు విష్ణు, అనపరెడ్డి శేఖర్, అక్కి చంద్రారెడ్డి, షేక్ మహమ్మద్ వల్లి, వై శ్రీనివాస్ రెడ్డి, సిహెచ్ సూరిబాబు, చెన్నారెడ్డి హరిచంద్ర రెడ్డి, వాసుమల్లి గణేష్, రమణరాజు ,చెరుకూరు మధు, కొండేటి నరసింహారావు, మైపాడు అల్లాబక్షు, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, సిబ్బంది, వార్డు సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి

కోసం పని చేస్తానని నగర వైఎస్ఆర్సిపి అధ్యక్షులు సన్నపురెడ్డి పెంచలరెడ్డి స్పష్టం చేశారు. . నెల్లూరు నగరంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సుమారు రెండు దశాబ్దాల నుంచి తాను రాజకీయాల్లో క్రియాశీలకంగా ఉన్నానని, నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, రూరల్ ఇన్చార్జ్ ఆదాల ప్రభాకర్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సిటీ అధ్యక్షుడిగా తన పేరును ప్రతిపాదన పంపి ఆమోదం పొందేలా కృషి చేశారని తెలిపారు. ఎంపీ ఆదాల అందించిన సహకారానికి తన కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, నెల్లూరు నగర ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్, విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, కూడా సిటీ అధ్యక్షులుగా తనను నియమించేందుకు అంగీకరించి ఆమోదముద్ర వేయించారని వారికి ధన్యవాదాలు తెలిపారు.నెల్లూరు కార్పొరేషన్ పరిధిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా నిరంతరం పని చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నగర వైఎస్ఆర్సిపి ఉపాధ్యక్షులు వేలూరు శ్రీధర్ రెడ్డి, నగర ప్రధాన కార్యదర్శి కువ్వకొల్లు బాబ్జి యాదవ్, నెల్లూరు రూరల్ నియోజకవర్గం అధికార ప్రతినిధి లంకా శివరామరెడ్డి, వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి సునీల్ రెడ్డి, రైల్వే బోర్డు సభ్యులు స్వర్ణ వెంకయ్య, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు పాలకీర్తి రవి, క్లస్టర్ అధ్యక్షులు ముడియాల రామిరెడ్డి, యూత్ అధ్యక్షుడు మంగళపూడి శ్రీకాంత్ రెడ్డి, జిల్లా వైసీపీ యూత్ నేత కొండేటి శివారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## .హైవేపై అలంకారప్రాయంగా బస్‌షెల్టర్లు






### -సైజు స్వల్పం ... బస్టాండ్లకు దూరం......

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** నెల్లూరు-ముంబాయి రహదారిపై ఆత్మకూరు, మర్రిపాడు ప్రాంతాల్లో నిర్మించిన బస్‌షెల్టర్లు అలంకారపాయంగా దర్శనమిస్తూ ప్రయాణీకులకు ఏమాత్రం అక్కరకు రాకుండా నిరుపయోగంగా ఉంటున్నాయి. ఈ షెల్టర్ల నిర్మాణాలు బస్టాండ్లుకు దూరంగా ఉన్నందన వాటిని ప్రయాణీకుల కోసం నిర్మించారా, కాంట్రాక్టర్ల పబ్బం గడుపుకునేందుకా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. కనీసం నలుగురు కూడా సక్రమంగా వేచి ఉండలేని విధంగా చిన్నవిగా నిర్మించారు. అదీగాక వర్షం కురిస్తే నలువైపుల నుండి ఝల్లులు లోనికి పడేలా ఉన్నాయి. ప్రయాణీకులు బస్సుల కోసం వేచి ఉండాల్సిన ఈ షెల్టర్లను కనీసం 10మంది ఉండేలా నిర్మించకపోవడం గమనార్హం. ఇదిలా ఉండా ఈప్రాంతంలో చూస్తుంటే బస్టాండ్లుగా అందరూ వేచిఉండేచోట లేదా బస్సులు ఆగేచోట కాకుండా దూరంగా షెల్టర్లు నిర్మించారు. నెల్లూరుపాళెం వద్ద నాలుగు రోడ్ల కూడలి కాగా అటు బద్వేలు వైపు అర్థకిలోమీటరు దురంలో నిర్మించారు. నెల్లూరు వైపు కూడా దరంగా ఏర్పాటు చేశారు. ఆత్మకూరు, వింజమూరుల వైపు నిర్మించలేదు. సరే హైవేలో మాత్రమే నిర్మించారని భావిస్తే బస్సులు నిలిచే కూడలిలో కాస్తా అటో, ఇటో నిర్మించకుండా దూరం నిర్మించారు. అక్కడ బస్సులు ఆగినా ప్రయాణీకులు లగేజీలతో మళ్ళీ సెంటరు వరకు నడిచిరావాల్సిందే. నాలుగు రోడ్ల కూడలిలో ఒక వైపు దూరంగా దిగితే రెండో మార్గంలో బస్సు కోసం సెంటరు వరకు నడవాల్సి ఉంటుంది. ఏదైనా గ్రామమో, పట్టణమో అయితే చివరన బస్టాండున్నా అక్కడ ప్రయాణీకులు దిగి ఆటోలనో, ఇతర వాహనాలనో ఆశ్రయిస్తారు. కానీ హైవేపై బస్టాండుల వద్ద నిర్మిస్తే బాగుండేది. కానీ ఆవిషయం ఎవరూ పట్టించుకోలేదు. కాంట్రాక్టర్లు మాత్రం ఇష్టమొచ్చిన చోట నిర్మించారని సర్వత్రా వ్యాఖ్యానిస్తున్నారు. నారంపేట వద్ద ఒక బస్‌షెల్టరు ఉన్నా మళ్ళీ హైవే ప్రకారం రెండింటిని నిర్మించారు. ఈగ్రామంలో పాఠశాల పేరుతో కూడా 3భవనాలు గతంలో సిద్ధం చేశారని పలువురు వ్యాఖ్యానిస్తుంటారు. ఏదేమైనా హైవేపై నిర్మించిన షెల్టర్లు మాత్రం ప్రయాణీకులకనువుగా నిర్మించలేదని సర్వత్రా వ్యాఖ్యానిస్తున్నారు.

## వైకాపా సిటీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఖలీల్ అహ్మద్

కార్పొరేటర్ గా ఎన్నికయ్యారు.2021లో 43వ డివిజన్ నుంచి కార్పొరేటర్ గెలిచిన ఆయనకు డిప్యూటీ మేయర్ హోదా దక్కింది. ఇదిలా ఉంటే ప్రస్తుత సిటీ ఎమ్మెల్యే పి. అనిల్ కుమార్ యాదవ్ ను నరసరావుపేట ఎంపీ అభ్యర్థిగా ప్రకటించారు. దీంతో తన వ్యక్తిని ఎమ్మెల్యే చేయాలని భావించారు. ఈ నేపథ్యంలో శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని కలిసి ఖలీల్ అహ్మద్ కు సిటీ టికెట్ దక్కేలా కృషి చేశారు. దీంతో అనిల్ పంతం నెగినట్లు అయింది.

## వైసీపీ వైఫల్యాలే కూటమికి విజయం



**గూడూరు, మేజర్ న్యూస్:**వైసిపి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని జనసేన జిల్లా ఉపాధ్యక్షుడు తీగల చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జన సైనికులు గ్రామస్థాయిలో ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వైసీపీ వైఫల్యాలను వివరించాలని కోరారు. చిల్లకూరు మండలం పునగుంట పాలెం గ్రామంలో జనసేన, భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలతో పాటు పెంచిన పన్నులు గురించి అలాగే వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను వివరించి జనసేన, టీడీపీ అవశ్యకతను ప్రజలకు తెలియచేయ లన్నారు. నియోజకవర్గంలో ఉమ్మడి అభ్యర్థిని గెలిపించేందుకు టీడీపీ జనసేన కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఇంద్రవర్ధన్, ఆకుల సుధీర్, హేమంత్, సురేష్, ఈశ్వర్, మహేష్, సునీల్, హరికృష్ణ, సా యి, శివ, వసంత్ పాల్గొన్నారు.

## రైతులకు అండగా కిలివేటి కామిరెడ్డి

**పెళ్లకూరు మేజర్ న్యూస్ :** సూళ్లూరుపేట నియోజకవర్గ శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య , నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి మండలంలోని రైతులకు అండగా ఉంటున్నారు. మండలంలోని చెంబేడు, పునబాక, అర్థమాల, చెన్నప్పనాయుడుపేట రైతులు సాగునీరు లేక ఎంతో ఇబ్బంది పడుతున్న తరుణంలో వారి దృష్టికి తీసుకువెళ్లగా తక్షణమే వారు స్పందించి మండలంలోని రైతులతో కలిసి తెలుగు గంగ బ్రాంచ్ కాలవను పరిశీలించారు. రైతులకు తక్షణమే సాగునీటి విడుదల చేయాలని ఇరిగేషన్ ఈఈ తో మాట్లాడగా నీటిని విడుదల చేస్తామని అధికారులు హామీ ఇవ్వడంతో రైతుల ఆనందంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు.వారి వెంట వైసీపీ మండల అధ్యక్షులు ఒబ్బు వెంకటరత్నం, వైస్ ఎంపిపి బెల్లపు వెంకటరాఘవ రెడ్డి, లింగం నాయుడు, అట్ల కృష్ణయ్య అన్ని గ్రామాల రైతులు పాల్గొన్నారు.



## సంగం ఎంపీడీవో గా శేషగిరిరావు బాధ్యతలు..



**సంగం.మేజర్ న్యూస్.**సంగం ఎంపీడీఓ కార్యాలయం లో నూతన ఎంపీడీఓ గా పి.శేషగిరి రావు భాధ్యతలు శుక్రవారం చేపట్టారు.ఎన్నికల బదిలీ లలో భాగంగా అధికారులు అన్నమయ్య జిల్లా నుండి ఆయన్ను సంగం ఎంపీడీఓ గా బదిలీ చేశారు.ఈ సందర్భంగా సంతకం చేసి భాధ్యతలుతీసుకున్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేసేలా కృషి చేస్తానని అన్నారు. ఇక్కడ పనిచేస్తున్న సమయంలో మండల అభివృద్ధికి గట్టిగా కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. గతంలో ఇక్కడ పనిచేస్తున్న ఎంపీడీవో గోపి బదిలీ కావడంతో ఆయన స్థానంలో పి శేషగిరిరావు బాధ్యతలు చేపట్టారు.

## కోట ఎంపిడిఓ గా భాధ్యతలు స్వీకరించిన శంకరయ్య

**కోట, మేజర్ న్యూస్** తిరుపతి జిల్లా కోట మండల ఎంపిడిఓ గా ఎం శంకరయ్య శుక్రవారము భాత్యతలు స్వీకరించారు. ఈయన అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లి నియోజకవర్గం, బి కొత్తకోట మండలంలో విధులు నిర్వహిస్తూ కోటకు బదిలీ అయ్యారు. బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఎంపీడీవో శంకరయ్య మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు ,అధికారులు ,పాత్రికేయులు, కార్యాలయ సిబ్బంది, ప్రజల సహకారంతో మండల అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామన్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీవో కు పంచాయితీ సెక్రటరీలు, కార్యాలయ సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

## నేడు ఏ ఎస్ పేటలో విద్యుత్ అంతరాయం

**అనుమసముద్రంపేట మేజర్ న్యూస్.** ఏఎస్ పేట మండలంలో శనివారం విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఉంటుందని ట్రాన్స్కో ఏఈ నిరంజన్ వెల్లడించారు. విద్యుత్ సబ్‌స్టేషన్, సంరక్షణ మరమ్మత్తుల, నిమిత్తం ఏ.ఎస్ పేట,హసనాపురం,సబ్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాల్లో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు కరెంటు సరఫరా ఉండదని స్పష్టం చేశారు. మండలంలోని ప్రజలు విద్యుత్ అంతరాయానికి సహకరించాలని ఏఈ నిరంజన్ కోరారు

## ఏఎస్ పేట ఎంపీడీవోగా వెంకటేశ్వర్లు బాధ్యతలు

**అనుమసముద్రంపేట మేజర్ న్యూస్** మండలం ఎంపీడీవో కార్యాలయంలోఏఎస్ పేట నూతన ఎంపీడీవో గా కె వెంకటేశ్వర్లు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు ఎన్నికల బదిలీల్లో భాగంగా అన్నమయ్య జిల్లా గుర్రంకొండ మండల ఎంపీడీవో గా పనిచేస్తూ బదిలీపై నెల్లూరు జిల్లాఏఎస్పేట ఎంపీడీవో గా వచ్చి బాధ్యతలు స్వీకరించారు ఈ సందర్భంగా కార్యాలయ సూపరిండెంట్ శ్రీనివాసులు ఏపిఎం నారాయణసిబ్బంది పంచాయతీ కార్యదర్శులు నూతనంగా బాధ్యతలు చేపట్టిన వెంకటేశ్వర్లుకు అభినందనలు తెలియజేశారు ఈ సందర్భంగా ఎంపీడీవో కే వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు మండల ప్రజల సహకారంతో ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలను చేపడతామని తెలిపారు

# శిథిలావస్థకు చేరిన పాఠశాలకు తాళాలు...

### విద్యాశాఖ అధికారి. జానకిరామ్.



**సంగం(.మేజర్ న్యూస్.)**మండలంలోని.ఏ ఎస్ కండ్రిక లోమూతబడి శిథిలావస్థకు ప్రాథమిక పాఠశాల చేరుకోవడంతో ఆ పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి శుక్రవారం తాళాలు వేసి స్వాధీనం పరుచుకున్నారు. ఎందుకంటే ఆ పాఠశాలలో కొంతమంది అసాంఘిక కార్యక్రమాలు చేపడుతున్న విషయం స్థానిక రైతు బాణా శ్రీనివాసులు రెడ్డి ఫిర్యాదు మేరకు ఆ గ్రామానికి విద్యాశాఖ అధికారి జానకిరామ్ వెళ్లి శిథిలావస్థలో చేరుకున్న పాఠశాలను స్వాధీనం చేసుకొని, ఎవరు లోనికి వెళ్లకుండా ఆ పాఠశాలకు తాళాలు వేశారు. వేశారు.మూతబడిన ప్రాథమిక పాఠశాల కొంతమంది ప్రైవేట్ వ్యక్తుల చేతిలోఉన్నదని సొంత అవసరాలకువాడుకొనుచున్నారని స్పందనకు ఫిర్యాదు కూడా చేశారు. ఆ రైతు శ్రీనివాసరెడ్డి కోరిన విధంగ పాఠశాల స్వాధీనపరుచుకొనిలేవనెత్తిన అంశానికి పరిస్కారం లభించిదని పాఠశాల ఇక విద్యాశాఖ ఆధీనములోనే ఉంటుందని తెలియజేశారు.

# జగన్ వెంటే జనం....... వస్తున్నాం మరోసారి అధికారంలోకి.

### రాష్ట్ర మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి.



**ముత్తుకూరు, ఫిబ్రవరి3( మేజర్ న్యూస్)** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వెంటే జనం ఉన్నారని మరోసారి అధికారంలోకి తాము వస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రికాకాణి గోవర్ధన్ రెడ్డి అన్నారు . శుక్రవారం ముత్తుకూరు మండల కేంద్రంలో రాష్ట్ర మంత్రి పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు మంత్రి నిర్వహించారు. 1.19 కోట్ల రూపాయలతోని నిర్మాణం పూర్తి చేసిన సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ కాలువలు మంత్రి ప్రారంభం చేశారు. ముస్లింల స్మశాన వాటిక తో పాటు ఈద్గా మైదానం అభివృద్ధి పనులు ప్రారంభోత్సవం చేశారు. మండల కేంద్రం లో 43.60 లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని మంత్రి చేతుల మీదగా ప్రారంభం చేయడం జరిగింది. 50 లక్షల రూపాయల వ్యవసాయ మార్కెట్ కమిటి నిధులతో నిర్మించిన ఫిష్ మార్కెట్ ను కూడా ప్రారంభించారు. ఈ సందర్భంగా కొంతమంది లబ్ధిదారులకు ఇళ్ల స్థలాల పట్టాలు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం మంత్రి కాకాణి మాట్లాడారు. అర్హులైన ప్రతి ఒక్కరికి నాన్ ఫిషర్మెన్ ప్యాకేజీ ఇచ్చామని ఇంకా ఎవరైనా మిగిలి ఉంటే తప్పనిసరిగా ఇస్తామని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైకాపా అధ్యక్షులు మెట్టా విష్ణువర్ధన్ రెడ్డి , ఎంపీపీ గండవరం సుగుణ, పార్టీ సీనియర్ నాయకులు ఈదూరు రామ్మోహన్ రెడ్డి , మునుకూరు రవికుమార్ రెడ్డి, స్థానిక ఎంపీటీసీ సభ్యులు షేక్ నవీద్ భాష, సర్పంచులు లక్ష్మీ, ఆలపాక శ్రీనివాసులు, కావలి విజయ్ కుమార్, పల్లికొండ పెంచల ప్రతాప్ ముదిరాజ్, మునుకూరు జనార్ధన్ రెడ్డి,భక్తాని కనకయ్య , కృష్ణపట్నం ఉపసర్పంచ్ రాగాల వెంకటేశ్వర్లు తాసిల్దార్ బాలకృష్ణారెడ్డి, ఎంపీడీవో లక్ష్మణ్ కుమార్, గ్రామ సచివాలయం డిడిఓ చక్రం వెంకటేశ్వర్లు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వైసీపీ నేత షేక్ రహంతుల్లాకు జన్మదిన శుభాకాంక్షలు.



**నాయుడుపేట (మేజర్ న్యూస్):**వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనార్టీ నేత షేక్ రహంతుల్లా జన్మదినం సందర్భంగా సూళ్లూరుపేట శాసనసభ్యులు తెలివితే సంజీవయ్య జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కిలువేటి సంజీవయ్య మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న వివిధ కార్యక్రమాలను ప్రజలలోకి తీసుకువెళ్లడానికి విశేషంగా కృషి చేస్తున్న షేక్ రహంతుల్లాను అభినందిస్తూ ఆయన పార్టీలో ఉన్నత స్థానాన్ని అధిరోహించాలని ఆశించారు. రహంతుల్లా జన్మదినం సందర్భంగా పలువురు వైసీపీ నేతలు,మిత్రులు, శ్రేయోభిలాషులు రహంతుల్లా కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఏఎస్ పేట ఎంపీడీవో గా వెంకటేశ్వర్లు బాధ్యతలు



**అనుమసముద్రంపేట మేజర్ న్యూస్** మండలం ఎంపీడీవో కార్యాలయంలోఏఎస్ పేట నూతన ఎంపీడీవో గా కె వెంకటేశ్వర్లు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు ఎన్నికల బదిలీల్లో భాగంగా అన్నమయ్య జిల్లా గుర్రంకొండ మండల ఎంపీడీవో గా పనిచేస్తూ బదిలీపై నెల్లూరు జిల్లాఏఎస్పేట ఎంపీడీవో గా వచ్చి బాధ్యతలు స్వీకరించారు ఈ సందర్భంగా కార్యాలయ సూపరిండెంట్ శ్రీనివాసులు ఏపిఎం నారాయణసిబ్బంది పంచాయతీ కార్యదర్శులు నూతనంగా బాధ్యతలు చేపట్టిన వెంకటేశ్వర్లుకు అభినందనలు తెలియజేశారు ఈ సందర్భంగా ఎంపీడీవో కే వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు మండల ప్రజల సహకారంతో ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలను చేపడతామని తెలిపారు

# అశోక్ కుమార్ పాదయాత్రకు మద్దతుగా టిడిపి శ్రేణులు.



**నాయుడుపేట, (మేజర్ న్యూస్):**తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ముఖ్య మంత్రి కావాలని ఆకాంక్షిస్తూ ఇచ్ఛాపురం నుండి తిరుమల వరకు పాదయాత్ర చేస్తున్న అశోక్ కుమార్ నాయుడుపేట చేరుకున్న సందర్భంగా మాజీ ఎంపీ, సూళ్లూరుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం స్థానిక టిడిపి నేతలతో కలిసి మద్దతు తెలియజేశారు. శుక్రవారం నాయుడుపేట పార్టీ కార్యాలయం నుండి తిరుమలకు బయలుదేరిన అశోక్ కుమార్ పాదయాత్రను మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం జండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సభ్యులు పేరంశెట్టి శ్రీరాం ప్రసాద్,నాయుడుపేట పట్టణ పార్టీ అధ్యక్షులు కందల కృష్ణా రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కామిరెడ్డి అశోక్ రెడ్డి,పెళ్ళకురు మండల పార్టీ అధ్యక్షులు సంచి కృష్ణయ్య,పార్టీ యువ నాయకులు గూడూరు సుధీర్ రెడ్డి,తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు అవధానం సుధీర్, తెలుగు మహిళ జిల్లా ఉపాధ్యక్షురాలు సుగుణమ్మ, దాసరి సాధికార రాష్ట్ర కార్యదర్శి ఇమ్మిడి శెట్టి వెంకటేశ్వర్లు ,పార్టీ నాయకులు ప్రసాద్ నాయుడు, చిట్టేటి చెంచయ్య, కాపులూరు చక్రపాణి,సులేమాన్, కావ్య కృష్ణా రెడ్డి, సుబ్బయ్య, గాంధీ, లక్ష్మీ ప్రసన్న, బల్లి ముత్యాలయ్య,సురేష్ నాయుడు,ముసునూరు శ్రీనివాసులు , ఐటీడీపి గోపాల్ కృష్ణ, వాకిరి వెంకటేశ్వర్లు,చరణ్తదితరులు పాల్గొన్నారు.

# కురుగొండ ధనలక్ష్మిని సన్మానించిన ఒట్టూరు దంపతులు.



**నాయుడుపేట, (మేజర్ న్యూస్):**వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తిరుపతి జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి, నాయుడుపేట ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మిని శుక్రవారం నాయుడుపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఒట్టూరు కిషోర్ యాదవ్ దంపతులు ఘనంగా సన్మానించారు. నాయుడుపేట ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి వైసిపి జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శిగా నియమితులైన సందర్భంగా వైసిపి తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి ఒట్టూరు కిషోర్ యాదవ్, మాజీ ఏఎంసీ చైర్మన్ ఒట్టూరు రాధా కిషోర్ యాదవ్, ఏఎంసి డైరెక్టర్ పట్టుకోట రఘు లు కురుగొండ ధనలక్ష్మికి శాలువాలు కప్పి, పుష్ప గుచ్చాలు అందజేసి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు కురుగొండ ధనలక్ష్మి మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. రాబోయే ఎన్నికలలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ధనలక్ష్మి కృషి చేయాలని వారు ఆకాంక్షించారు.

# సమాజ వికాసంలో "లయన్స్" విశేష కృషి



**గూడూరు, మేజర్ న్యూస్** సమాజంలో తన వంతు కృషి చేస్తూ అసమానతలు తొలగించేందుకు పాటు పడుతున్న లయన్స్ క్లబ్ సేవలను వక్తలు కొనియాడారు. శుక్రవారంవిందూరు గ్రామంలో హై స్కూల్ పిల్లలకు స్పోర్ట్స్ కిట్ ఇవ్వడం స్కూలుకు బ్యాటరీ ఇవ్వడం జరిగింది. దీంతో పాటు విందూరు కాలనీ పేదలకు దుప్పట్లు అందచేశారు. గూడూరు సరస్వతి శిశు మందిరమునందు పేదలకు పలసరుకులు గిరిజనులకు చీరలు మరియు కుట్టు తెలిసిన పేద మహిళలకు జీవనోపాధి కి నూతన కుట్టు మిషను ఇవ్వడం చాలా అభినంద నీయమైన విషయమని లయన్స్ గవర్నర్ వై నాగేశ్వర యాదవ్ తెలియజేశారు. లయన్స్ డిస్ట్రిక్ట్ చైర్మన్ షేక్ రియాజ్ అహ్మద్ మాట్లాడుతూ గూడూరు లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఆర్ రవిచంద్ర ఎన్నో సేవా కార్యక్రమంలో ముఖ్యంగా విద్య వైద్యం మీద క్లబ్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలియజేస్తూ పేద విద్యార్థులు ప్రభుత్వ సహాయ సహకారాలను స్వచ్ఛంద సేవ సంస్థ ల సహాయాన్ని అందిపుచ్చుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ కే శివయ్య ట్రెజరర్ పి వీరేంద్రనాథ్ జోన్ చైర్మన్ గురునాథం సోమిశెట్టి చెంచురామయ్య లయన్ మురళి రెడ్డి లయన్ రామ్మోహన్ ఏం రూపేష్ రెడ్డి అక్కన రమణయ్య పంచాయతీరాజ్ డిఇ రవీంద్ర కుమార్ మొదలుకున్నవారు పాల్గొన్నారు.

# జపాన్‌లోని టోక్యో "ఆటోమోటివ్ ఎక్స్ పో" లో మెరిసిన శ్రీసిటీ





**తడ మేజర్ న్యూస్** :దేశంలోని ప్రముఖ పారిశ్రామిక నగరం శ్రీసిటీ, గత వారం జపాన్‌లోని టోక్యోలో జరిగిన ఆటోమోటివ్ వరల్డ్-2024లో పాల్గొని, ప్రపంచ స్థాయిలో ప్రధాన వ్యాపార గమ్యస్థానంగా తన ప్రాధాన్యతను చాటుకుంది. ఆటోమోటివ్ సాంకేతికతకు సంబంధించి ఆసియాలో అతిపెద్ద ఈ ఎగ్జిబిషన్ (16వ ఎడిషన్) లో పారిశ్రామిక దిగ్గజాలు, ఆవిష్కర్తలు, ఔత్సాహికులను ఒకచోట చేరి ఆటోమోటివ్ రంగ భవిష్యత్తు ప్రణాళికలు, తాజా పురోగతి పై చర్చించడం జరుగుతుంది. తాము రూపొందించుకున్న మార్కెటింగ్ సూత్రాలు, ప్రణాళికల మేరకు శ్రీసిటీ మార్కెటింగ్ బృందం, ఎగ్జిబిషన్ లో పాల్గొన్న పెట్టుబడిదారులకు ఇచ్చిన సమగ్ర వివరణ, ప్రపంచస్థాయి పారిశ్రామిక కేంద్రమైన శ్రీసిటీపై గణనీయ ఆసక్తిని పెంచింది. ఎలక్ట్రిక్ వాహనాలు, అటానమస్ డ్రైవింగ్, కనెక్టడ్ కార్ల అత్యాధునిక పురోగతిని ఈ కార్యక్రమంలో ప్రదర్శన ఇచ్చారు. దేశంలో రెండవ అతిపెద్ద జపనీస్ ఇండస్ట్రియల్ టౌన్‌షిప్‌గా మరియు పలు ప్రత్యేకతలను హైలైట్ చేస్తూ ఎగ్జిబిషన్ లో ఏర్పాటు చేసిన శ్రీసిటీ స్టాల్ అందరి దృష్టిని ఆకర్షించింది. శ్రీసిటీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ (మార్కెటింగ్) ఆర్.శివశంకర్, డిప్యూటీ జనరల్ మేనేజర్ (మార్కెటింగ్) గోపి కృష్ణ స్టాల్ సందర్శకులకు శ్రీసిటీ అగ్రశ్రేణి మౌళిక సదుపాయాలు, వేగవంతమైన అభివృద్ధిని, శ్రీసిటీ హబ్‌లో తయారీ యూనిట్లను స్థాపించడం వల్ల కలిగే వివిధ ప్రయోజనాలను వివరించారు. ఆటోమోటివ్ వరల్డ్-2024లో తమ భాగస్వామ్యం విజయవంతమైందంటూ శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి తన సందేశంలో వ్యాఖ్యానించారు. ప్రపంచవ్యాప్త పెట్టుబడిదారులకు, ముఖ్యంగా తమ జపనీస్ భాగస్వాములకు శ్రీసిటీ ప్రత్యేక బలాలు మరియు పెట్టుబడి అవకాశాలను ప్రదర్శించడానికి ఈ ఈవెంట్ అత్యంత విలువైన వేదికగా ఆయన అభివర్ణించారు. ఈ భాగస్వామ్యం శ్రీసిటీ మరింత పారిశ్రామిక అభివృద్ధికి, ప్రత్యేకించి ఆటోమోటివ్ తయారీ రంగంలో నిరంతర వృద్ధికి దోహదపడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# పేదల ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి



**సీతారాంపురం మేజర్ న్యూస్** రాష్ట్రంలోని పేదల ఆరోగ్యంపై ముఖ్యమంత్రి వై జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక దృష్టి సాధించారని ఉదయగిరి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం నాడు బసిరెడ్డిపల్లి సచివాలయ పరిధిలో జరిగిన ఆరోగ్య రక్ష 2 కార్యక్రమానికి మేకపాటి రాజగోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మండల ఎంపీపీ చింతం రెడ్డి పద్మావతి సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రం, ఆరోగ్యాంధ్ర రాష్ట్రంగా తీర్చిదిద్దాలనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జగనన్న సురక్ష 2 కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మంగా ప్రారంభించారని తెలిపారు. గత తెలుగుదేశం పార్టీ హయంలో విద్యా వైద్యం అనేది మొక్కుబడిగా ఉండేదని ప్రస్తుతం రాష్ట్రంలోని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం విద్య వైద్యాన్ని రెండు కళ్ళుగా తీసుకొని ప్రతి ఒక్కరికి అందేలా చూస్తున్నారని తెలిపారు. నాడు నేడు ఫేస్ 2 కార్యక్రమం ద్వారా ప్రతి పేద ఇంటి బిడ్డకు ఇంగ్లీష్ మీడియం విద్య అందిస్తూ, టీవీ స్క్రీన్ పై విద్య నేర్పిస్తున్నారని తెలిపారు. ఆరోగ్యశ్రీ లో మార్పులు చేసి ప్రతి కుటుంబానికి 25 లక్షల మేర వైద్యం చేసుకుని సదుపాయం కల్పించాలని తెలిపారు. ప్రతి పేదవాడికి కార్పొరేట్ తరహా వైద్యం అంధేలా చేస్తున్నారని తెలిపారు. 2024 ఎన్నికల్లో రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్క కుటుంబం జగనన్నను మరల ముఖ్యమంత్రి చేసుకునేలాగా ముందడుగు వేయాలని తెలిపారు. జగనన్న మరలా ముఖ్యమంత్రి ఎందుకు కావాలి అన్న ప్రశ్న కు ప్రతి ఒక్క ఇంట్లో సమాధానం ఉందని 2024 అసెంబ్లీ ఎన్నికల్లో ఈవీఎం ద్వారా సమాధానం చెబుతారని తెలిపారు. ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం ద్వారా ఎంతో మంది పేదంటి క్రీడాకారులను గుర్తించి రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికయ్యాలాచేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి దక్కుతుందని తెలిపారు. అనంతరం మర్రి ఊట్ల శివాలయంలోని శ్రీ రామయ్య స్వామి ఆశ్రమాన్ని మేకపాటి రాజగోపాల్ రెడ్డి సందర్శించి, రామయ్య స్వామి దీవెనలు పొందారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షులు చింతం రెడ్డి వెంకటసుబ్బారెడ్డి మండల ఉపాధ్యక్షులు బసిరెడ్డి కృష్ణారెడ్డి, మండల జెసిఎస్ అధ్యక్షులు బాలినేని మాబయ్య, మండల సింగల్ విండో అధ్యక్షులు గోరంట్ల తిరుపాలు, అయ్యవారిపల్లి సర్పంచ్ దుర్గయ్య, సచివాలయ కన్వీనర్ %ూ%.వెంకటరెడ్డి, ఇంచార్జ్ ఎంపీడీవో భార్గవి,%ంఱ%. అనూష ,డాక్టర్ స్వప్న, తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎంపీడీవో గా అబ్దుల్ కలాం ఆజాద్

**సీతారాంపురం మేజర్ న్యూస్** సీతారామపురం మండల నూతన ఎంపీడీవో గా షేక్ అబ్దుల్ కలాం ఆజాద్ శుక్రవారం నాడు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా అబ్దుల్ కలాం ఆజాద్ మాట్లాడుతూ మండల ప్రజలకు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండి మండల అభివృద్ధి కోసం అహర్నిశలు పనిచేస్తారని తెలిపారు. ప్రధానంగా ఎన్ఆర్ఈజీఎస్, సచివాలయాల పరిధిలో ఉన్న సమస్యలపై సత్వర పరిష్కారం చూపిస్తానని తెలిపారు.



## పేద ప్రజల ఆరోగ్య సంరక్షణకే జగనన్న ఆరోగ్య సురక్ష.ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి



**నాయుడుపేట (మేజర్ న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష పథకం సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నాయుడుపేట ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి కోరారు. శుక్రవారం నాయుడుపేట మండలంలోని విన్నమాల సచివాలయం పరిధిలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పురుగొండ ధనలక్ష్మి మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ద్వారా అనేక రకాల వ్యాధులకు ఉచిత పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేస్తున్నట్లు తెలియజేశారు. వైద్య పరీక్షల అనంతరం శస్త్ర చికిత్సలు అవసరమైన వారికి నెల్లూరు, తిరుపతి నగరాల్లోని ప్రభుత్వ ఆసుపత్రిల్లో ఉచితంగా శస్త్ర చికిత్సలు చేసి, మందులు పంపిణీ చేస్తున్నట్లు ఆమె తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ శంకరయ్య,సర్పంచ్ వాకాటి సోమశేఖర్,ఎంపీటీసీ సభ్యులు హరిరెడ్డి,కౌన్సిలర్ సురేఖ దంపతులు,ఈ ఓ పి ఆర్ డి గోపాల్,డాక్టర్ వికాస్ తదితరులు పాల్గొన్నారు.

## నెహ్రూ భారతి వృద్ధుల ఆశ్రమం నందు న్యాయ విజ్ఞాన సదస్సు.

**నెల్లూరు మేజర్ న్యూస్:** హైకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం నెల్లూరు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి , డాక్టర్ సి యామిని ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి , సీనియర్ సివిల్ జడ్జ్ కె వాణి ఆధ్వర్యంలో ఈరోజు నెహ్రూ భారతి వృద్ధుల ఆశ్రమం కొత్తూరు. నందు న్యాయ విజ్ఞాన సదస్సుజరిగింది. ఈ సదస్సులో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి , సీనియర్ సివిల్ జడ్జ్ కే వాణి మాట్లాడుతూ న్యాయసహాయం భారతదేశంలో వ్యక్తుల మధ్య వచ్చే తగాదాలు కోర్టు ద్వారా పరిష్కరించుకోవడానికి అధిక కాలం పట్టటమే గాక అధిక శ్రమ ఖర్చులతో కూడిన పని సాధారణ ప్రజలు ఈ ఖర్చును భరించలేరు పేదరికం సామాజికంగానూ ఆర్థికంగానూ వెనుకబాటుతనం నిరక్షరాస్యత మొదలైన కారణాలతో పౌరునికి న్యాయ పాలన అందుబాటులో లేదు అయితే 39 (అ రాజ్యాంగ అధికరణ ప్రకారం ప్రభుత్వం చట్టం ద్వారా నిర్దిష్టమైన ప్రణాళికలతో ప్రజలకు ముఖ్యముగా ఆర్థికంగా సామాజికంగా వెనుకబడి ఉన్న వర్గాలకు నిరక్షరాస్యులకు అంగవైకల్యం ఉన్న వ్యక్తులకు ఉచిత న్యాయ సహాయం అందజేయాలి ఈ దిశలో ప్రభుత్వం 1987 సంవత్సరంలో న్యాయ సేవధికార సంస్థల చట్టాన్ని రూపొందించి దేశవ్యాప్తంగా న్యాయ సేవ అధికార సంస్థలను ఏర్పాటు చేసి ప్రతిష్టమైన ఉచిత సేవలు సమాజంలోని వెనుకబడిన వర్గాలకు మహిళలకు అందజేయాలని సంకల్పించింది అలాగే సీనియర్ సిటిజన్ తల్లిదండ్రుల రక్షణ మరియు పోషణ తల్లిదండ్రులను కుటుంబంలోని ఇతర వయోవృద్ధులను వృద్ధాప్యంలో నిర్లక్ష్యం చేయడం చే హేయకరమైన విషయం బిడ్డలను పెంచి ఉద్యోగులు చెప్పించి ప్రయోజకులను చేసిన తల్లిదండ్రులను వృద్ధులను నిర్లక్ష్యం చేయరాదు చాలామంది తల్లిదండ్రులను వృద్ధులను సీనియర్ పౌరులను వారి బిడ్డలు బంధువులు నిర్లక్ష్యం చేయడం ఇంటి నుండి బయటకు గెంటి వేయడం జరుగుతుంది వృద్ధాప్యంలో ఎలాంటి వారి రక్షణ కోసం 2007 సంవత్సరంలో తల్లిదండ్రుల సీనియర్ సిటిజెన్ల పోషణ సంక్షేమ చట్టం అమలులోకి వచ్చిందని అలాగే మీకు ఏమైనా సమస్యలు ఉంటే మా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థను సంప్రదించవచ్చునని తెలిపినారు .ఈ కార్యక్రమంలో లాల్ అహ్మద్ , షాహిద్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# అండగా నిలవండి,తీర ప్రాంత గ్రామాల తాగునీరు, రోడ్డు సమస్యల శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తాం: తెదేపా మండల అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు.

### ప్రచారంలో స్పీడ్ పెంచిన సైకిల్ పార్టీ.

### మోసపూరిత వాగ్దానాలతో

### గద్దెనెక్కిన వైకాపాకు బుద్ధి చెప్పండి.

### బురదగాలి కొత్తపాలెం పంచాయితీ పరిధిలో ఇంటింటికీ

### తేదేపా,బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీపై ప్రచారం.

**చిట్టమూరు మేజర్ న్యూస్** 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి అందరూ అండగా నిలిచి,ఆశీర్వదించాలని,తీర ప్రాంత గ్రామాల మౌలిక వసతులు,అభివృద్ధికి పని చేస్తామని ఆ పార్టీ చిట్టమూరు మండల అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు పేర్కొన్నారు. శుక్రవారం చిట్టమూరు మండలంలోని బురదగాలి కొత్తపాలెం పంచాయతీల పరిధిలో ఇంటింటికి తెలుగుదేశం,బాబు షూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీపై ప్రచారం నిర్వహించారు.మినీ మేనిఫెస్టో పై ఇంటింట ప్రచారం నిర్వహించి,కరపత్రాలను పంపిణీ చేశారు.మాజీ శాసన సభ్యులు,గూడూరు నియోజ కవర్గ ఇంచార్జ్ డాక్టర్ పాశిం సునీల్ కుమార్ ఆదేశాలతో రచ్చబండ నిర్వహించి ఆరు గ్యారెంటీ పథకాలను వివరించారు.మోసపూరిత వాగ్దానాలతో గద్దెనెక్కి, బలహీన వర్గాలపై దమనకాండలు నిర్వహిస్తున్న వైకాపా ప్రభుత్వాన్ని సాగనంపాలన్నారు.తీరప్రాంత బురదగాలి కొత్తపాలెం పంచాయతీ పరిధిలోని గ్రామాలకు తాగునీరు,రోడ్డు ప్రధాన సమస్యలపై స్థానికుల నుండి ఫిర్యాదులు వెల్లువెత్తగా,తీర ప్రాంత గ్రామాలకు నాడు రాజీవ్ టెక్నాలజీ ద్వారా తాగునీరు, రోడ్డు వసతులు



కల్పించిన తెలుగుదేశం పార్టీ మళ్లీ అధికారంలోకి రాగానే సమస్యల శాశ్వత పరిష్కారాన్ని కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు శివకోటారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గుంపర్ల చిన్నారావు,మండల నాయకులు విద్యాసాగర్ నాయుడు,జిల్లా రైతు కార్యదర్శి మారంరెడ్డి జనార్దన్ రెడ్డి,అరవపాలెం సర్పంచ్ నల్లారెడ్డి రాజేష్ రెడ్డి,మండల బీసీ సెల్ అధ్యక్షులు కాపులూరి చెంచురామాచారి,కల్లూరు మణి,గణపతి,స్థానిక నాయకులు యర్రబోతు సుబ్రహ్మణ్యం,ఈశ్వరవాక నరేష్ రెడ్డి,ఎర్రబోతు ఉదయ్ కుమార్,మీజూరు నాగరాజు, మహేష్,బాలాజీ లతో పాటు నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆశీర్వదించండి ఆగిన అభివృద్ధిని కొనసాగిస్తా



### మహిళల సంక్షేమానికి పెద్దపీట..

### ..బొల్లినేని వెంకట రామారావు

**వింజమూరు మేజర్ న్యూస్** మహిళా సంక్షేమానికి చంద్రబాబు నాయుడు పెద్దపేట వేస్తున్నారని తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే మహిళా సంక్షేమం కోసం ఉచిత బస్సు ప్రయాణం మూడు గ్యాస్ సిలిండర్లు అమ్మవడి అంటూ అనేక సంక్షేమ పథకాలను తీసుకువచ్చి మహిళలను మహాశక్తిగా ఎదిగేలా చేస్తారని మాజీ శాసనసభ్యులు ఉదయగిరి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ బొల్లినేని వెంకట రామారావు పేర్కొన్నారు.శుక్రవారం వింజమూరు పట్టణం లోని బీసీ కాలనీ జి బి కే ఆర్ యస్ టికాలనీలో ప్రజా దీవెన యాత్ర కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి టిడిపి ముద్రించిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ ప్రజా దీవెనయాత్రలో బీసీ కాలనీ వాసులు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బొల్లినేని మాట్లాడుతూ2024లో అధికారంలోకి రాబోయేది తెలుగుదేశం పార్టీ అని ఎవరు అధైర్య పడకుండా ముందుకు సాగాలన్నారు. మహిళలకు పూర్తి భద్రత తెలుగు దేశం పార్టీలోనే అన్నారు. ఎన్నికల గడువు రెండు నెలలు మాత్రమే ఉన్నందున ప్రతి కార్యకర్త తెలుగుదేశం పార్టీ విజయం కొరకు కృషి చేయాలన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన వాగ్దానాలను కచ్చితంగా అమలు చేస్తామని అదేవిధంగా వింజమూరు పట్టణంలో సమ్మర్ స్టోరేజ్ తో పాటు ఆగిన అభివృద్ధిని కొనసాగిస్తానని తెలిపినారు కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు వికాస్ హరికృష్ణ, వింజమూరు మండల కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి, సీతారాంపురం మండల మాజీ జడ్పిటిసి సభ్యులు కలివేల జ్యోతి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్ గూడ నర్సారెడ్డి, కోడూరు నాగిరెడ్డి, గణపం సుదర్శన్ రెడ్డి మంచాల శ్రీనివాసులు నాయుడు యారం కిష్టయ్య రామ్మోహన్రావు గురుజాల వాసు గురుజాల వెంకటరమణయ్య చల్ల వెంకటేశ్వర్లు యాదవ్ దుద్దుగుంట శీను చావా మహేంద్ర చెన్నుపాటి ప్రసాదువెంకటేశ్వర్లు,భాష,మాలాద్రి,పెరుమాళ్ళు,సుధాకర్ రెడ్డి,శ్రీనివాసులు, నూతలపాటి జయలక్ష్మి గంగపట్ల హాజరత్ ఆరికొండ శ్రీను, జనసేన మండల కన్వీనర్ సత్యనారాయణ వెలుగోటి సురేష్ మరియు తెలుగుదేశం జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అజ్మీర్ దర్గాలో ప్రత్యేక ప్రార్ధనలు.



**గూడూరు రూరల్ .మేజర్ న్యూస్.** అజ్మీర్:భారతదేశంలోపవిత్ర పుణ్య క్షేత్రాలలో ఒకటైన అజ్మీర్ దర్గా నందు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ మైనారిటీ నాయకుడు రాష్ట్ర కార్యదర్శి మగ్ధూమ్ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తిరిగి 2024 లో కూడా ముఖ్యమంత్రి అవ్వాలని 175 కు 175 స్థానాలు గెలవాలని ముఖ్యంగా గూడూరు నియోజకవర్గం నుండి పోటీలో ఉన్న మేరిగ మురళీధర్ అత్యంత భారీ మెజారిటీ తో గెలుపొందాలని శుక్రవారం ఉదయం తెల్లవారుజామున జగన్,మురళీధర్ లు వుండే చిత్రాన్ని దర్గా వద్ద ఆవిష్కరించి దర్గా లో చాదర్ సమర్పించి ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ సందర్భంగా చరవాణి ద్వారా మగ్ధూమ్ మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి ని ఓడించడానికి దుష్ట శక్తులన్ని పొత్తులుగా ఏర్పడి ప్రయత్నాలు చేస్తున్నారని వారి ప్రయత్నాలు విఫలం అవడం ఖాయమని ప్రజలు జగన్ వెంటే ఉన్నారని అన్నారు అలాగే గూడూరు నియోజకవర్గం నుండి మేరిగ మురళీధర్ అత్యంత భారీ మెజారిటీతో గెలుపొందాలని అజ్మీర్ దర్గాలో చాదర్ సమర్పించి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మగ్ధూమ్ వెంట అంజద్,ఆసీఫ్,అర్షద్ లు పాల్గొన్నారు.

# తిమ్మ నాయుడు పాలెం లో భూమి పూజ మహోత్సవం



**కోట,మేజర్ న్యూస్** తిరుపతి జిల్లా కోట మండలం తిమ్మానాయుడుపాలెం గ్రామంలో శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ సంత కాళహస్తీశ్వర స్వామి దేవాలయం పున నిర్మాణం కొరకు శుక్రవారం భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త వారసులైన మల్లాపు రమేష్ శెట్టి మాట్లాడుతూ ఈ దేవాలయం సుమారు 400 సంవత్సరాలు క్రితం రాజుల కాలంలో నిర్మించ బడినదని శాసనాల ద్వారా తెలిస్తుంది. 50 సంవత్సరాలుగా మా తండ్రిగారు కీర్తిశేషులు మాన్యశ్రీ మల్లాపు శివరామయ్య సెట్టి ఆలయ కమిటీ మెంబర్లుగా, ధర్మకర్తలుగా వ్యవహరిస్తూ నిత్య నైవేద్యం, దివ్య పూజలు నిర్వహిస్తూ దేవాలయమును బాగుపరుచుకుంటూ రావడం జరిగిందని తెలిపారు.ఆయన మరణించిన పిమ్మట దేవాలయమును మల్లాపు శివ శెట్టి గారి వారసులమైన మల్లాపు శివ శెట్టి గారి సన్స్ మల్లాపు రమేష్ శెట్టి ఆధ్వర్యంలో నూతన నిర్మాణం ప్రతిష్ట కొరకు అందరి సహకారంతో ,గ్రామస్తుల సహకారంతో దేవాలయ నిర్మాణ భూమి పూజ చేయడం జరిగింది. ఈ దేవాలయ అంచనా సుమారు 2 కోట్ల 25 లక్షలు గా ఎండోమెంట్ ఫ్రెండ్ కొంత సహాయం చేయడం జరిగిందని తెలిపారు. అందరి సహాయ సహకారాలతో కార్తీకమాసం లోపు ఆలయ నిర్మాణాన్ని పూర్తి చేయాలని కోరుకుంటున్నామన్నారు. ఆలయ భూమి పూజ కార్యక్రమానికి ఎరటపల్లి మధుసూదన్ రెడ్డి ,నల్లపరెడ్డి జగన్మోహన్ రెడ్డి,భక్తులు ,గ్రామస్తులు విరివిగా పాల్గొని భూమి పూజ మహోత్సవ కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరిగింది.

# సామజిక తనిఖీ ప్రజావేదికలో ఇద్దరు సస్పెండ్

**చిల్లకూరు ఎఫ్. ఏ , టెక్నికల్**

**అసిస్టెంట్ లను సస్పెండ్ చేసిన పిడి**

**పలు సమస్యలపై భారీ జరిమాన విధించిన పిడి**

**విధినిర్వహణలో లోటుపాట్లు ఉంటే చర్యలు తప్పవు**

**జిల్లా ఉపాధి హామీ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాస్ ప్రసాద్**

**పెళ్లకూరు మేజర్ న్యూస్** :మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో విధులు నిర్వహిస్తున్న మండలంలోని చిల్లకూరు పంచాయతీ క్షేత్ర సహాయకులు వి. రత్నయ్య ను ,టెక్నికల్ అసిస్టెంట్ కృష్ణవేణి లపై జిల్లా ఉపాధి హామీ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాస్ ప్రసాద్ సస్పెండ్ వేటు విధించారు.పలు రికార్డులు ఇవ్వనందున వీరిద్దరినీ సస్పెండ్ చేస్తున్నట్లు వారు ఉత్తర్వులు జారీ చేశారు.మండలంలోని మండలం పరిషత్ అభివృద్ధి కార్యాలయం నందు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ 2022 - 2023 సంవత్సరానికి సంబందించి సామజిక తనిఖీ ప్రజావేదికను ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధి హామీ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాస్ ప్రసాద్ హాజరై పలు రికార్డ్ లను అయన పరశీలించారు.ఈ సందర్భంగా పిడి మాట్లాడుతూ 2022 - 2023 సంవత్సరానికి గాను మొత్తం పని ఖర్చులు 3 కోట్ల 74 లక్షల 33 వేల రూపాయలని వారు తెలిపారు.మండలం మొత్తం మీద 24 పంచాయతీలకు గాను



10 వేల 154 జాబ్ కార్డులు ఉన్నాయని అందులో 9 వేల 97 జాబ్ కార్డులు యాక్టీవ్ లో ఉన్నాయని పేర్కొన్నారు. సామజిక తనిఖీలో అన్ని పంచాయతీలకు పలు సమస్యలు ఉన్నందున నమే బోర్డులు రికవరీ కింద 1 లక్ష 83 వేల 580 రూపాయలను జరిమానా విధిస్తున్నట్లు వారు వారు తెలిపారు.అదేవిదంగా అన్ని పంచాయతి ల క్షేత్ర సహాయకులలో కొంతమంది మాత్రం విధులు చక్కగా నిర్వహిస్తున్నారని వారిని అభినందించారు.అనంతరం ప్రతి ఒక్కరికి 100 రోజులు పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని , పని చేస్తున్నప్పుడు కూలీలకు అన్ని సౌకర్యాలు కల్పించాలని వారు తెలియచేసారు.క్షేత్ర సహాయకులు విధినిర్వహణలో ఎలాంటి లోటపాట్లు జరిగిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వారిని ఉపేక్షించేది లేదని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో అంబుడ్స్ మ్యాన్ రాసరాయ నాయుడు, డి. పి. ఓ భాగ్యలక్ష్మి, ఎంపిడిఓ కె సురేష్ బాబు, ఎపిఓ దయానంద్, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తూపిలి లో రక్త దాన శిబిరం

**వాకాడు మేజర్ న్యూస్** వాకాడు మండల పరిధిలోని జువ్వినట్టు గ్రామ పంచాయతీ తూపిలి గ్రామంలో శుక్రవారం విద్య ఫౌండేషన్ గూడూరు కన్వీనర్ ఆనం నవీన్ ఆధ్వర్యంలో శుక్రవారం భారీ రక్తదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వాకాడు సొసైటీ చైర్మన్ కొడవలూరు దామోదర్ రెడ్డి మాట్లాడుతూ తూపిలి గ్రామంలో రక్తదాన శిబిరం కార్యక్రమం నిర్వహించిన నవీన్ కు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నాను. ఈ ప్రాంతంలో రక్తదాన శిబిరం కార్యక్రమం ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు, నోవా బ్లడ్ బ్యాంకు వారు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అన్నారు, ఇలాంటి క్యాంపులు ఏర్పాటు చేయడం నవీన్ ను ప్రత్యేకంగా అభినందిస్తుందో తోపాటు, నవీన్ కు నా వంతు పూర్తి సహకారం ఉంటుందన్నారు. అనంతరం భారీ కేకు కట్ చేసి అందరికీ పంచిపెట్టారు.ఆనం నవీన్ ఆధ్వర్యంలో జరిగిన భారీ బైక్ ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. నవీన్ మాట్లాడుతూ బ్లడ్ క్యాంప్ ద్వారా సుమారు 500 మంది



స్వచ్ఛందంగా రక్తం ఇవ్వడం జరిగిందన్నారు. వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సిద్ధారెడ్డి మధుసూదన్ రెడ్డి, వైకాపా సీనియర్ నాయకుడు, ఏఎంసి డైరెక్టర్ జనార్ధన్ రెడ్డి, గెడి శ్రీధర్ రెడ్డి, విద్య ఫౌండేషన్ సభ్యులు బట్ట కార్తీక్,మాధవ్, సన్నీ, పవన్, సురేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## అర్చకులు పురోహితులకు పంచాంగముల వితరణ...

**వాకాడు మేజర్ న్యూస్** తిరుపతి జిల్లా వాకాడు మండలం బాలిరెడ్డిపాళెం శ్రీ పట్టాభిరామాలయం కేంద్రంగా నడపబడుతున్న శ్రీ సీతారామధార్మిక సేవా సంస్థ ఆధ్వర్యంలో నెల్లూరు జిల్లా కందుకూరు మండలం కొండముడుసుపాలెం శ్రీ చెన్నకేశవస్వామి కళ్యాణ మండపంలో ఆలయ ప్రధాన అర్చకులు వాకాణి శ్రీనివాసాచార్యులు,సంస్థ ప్రతినిధి దీవి అనంతబాబు చేతుల మీదుగా 50 మంది అర్చకులు,పురోహితులకు రామిరెడ్డి మధుకిరణ్ రెడ్డి, రావులకొల్లు పరాంకుశం సత్యనారాయణచార్యులు కుమారులు రావులకొల్లు పరాంకుశం పూర్ణానందబాబు, ప్రసాద్ బాబుల ఆర్థిక సౌజన్యంతో పదివేల రూపాయల విలువ చేసే పంచాంగముల వితరణ జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న కందుకూరు కిషోర్ కుమార్ ఆచార్యులు మాట్లాడుతూ ధార్మిక జీవితంలో ప్రతినిత్యం ఉపయోగపడే ఎంతో విలువైన తిరుమల తిరుపతి దేవస్థానముల ఆస్థాన సిద్ధాంతి, శ్రీశైల ఆస్థాన సిద్ధాంతిల శ్రీ క్రోధి నామ సంవత్సరం రెండు పంచాంగములను తమ ప్రాంతంలోని అర్చకులు,పురోహితులకు శ్రమకోర్చి ఇచ్చినందుకు దాతలకు ప్రతినిధులకు ధన్యవాదములు తెలియజేశారు. కార్యక్రమంలో మద్దాలి సుబ్బయ్య, మహాదేవపురం ప్రసాద్, శ్రీరామగిరి ప్రసాద్, శింగంపల్లి నరసింహారావు, కోవూరు రమణ, గణపతిరాజు నాగరాజు, కోదండం తదితరులు పాల్గొన్నారు.

## మెట్ట పంటలకు సాగునీరు విడుదల



**ఉదయగిరి మేజర్ న్యూస్.**మండలంలోని గండిపాళెం జలాశయం ఆయకట్టు భూముల్లో సాగు చేసిన మెట్ట పంటలకు సాగునీరు విడుదల చేసినట్లు జలవనరుల శాఖ ఈఈ ఆర్. వెంకటేశ్వర్లు తెలిపారు. శుక్రవారం అధికారులతో కలిసి జలాశయాన్ని పరిశీలించి రైతులతో చర్చించారు. అనంతరం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ జలాశయంలో ప్రస్తుతం 2.5 అడుగల మేర నీరు ఉందన్నారు. ఆయకట్టు భూముల్లో మెట్ట వంటలు సాగు చేసిన రైతులు పంటలు ఎండుతున్నాయి, నీరు వదలాలని తమ దృష్టికి తీస కొచ్చారన్నారు. దీంతో కుడి కాలువకు 30, ఎడమ కాలువకు 50 క్యూసెక్కుల చొప్పున నీరు విడుదల చేశామన్నారు. నీటిని వృథా చేయకుండా జాగ్రత్తగా వాడుకోవాలని రైతులకు అవగాహన కల్పించామన్నారు. తొలుత స్థానిక సబ్ డివిజన్ కార్యాలయంలో రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసి సిబ్బందికి తగు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జలవనరుల శాఖ డీఈ చంద్రమౌళి, ఏఈలు వేణు, సురేష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లపై కంకరతో కష్టాలు.

**ఉదయగిరి మేజర్ న్యూస్** : పట్టణంలోని ప్రధాన రహదారులపై ఎక్కడపడితే అక్కడ కంకర పడి ఉండడంతో వాహనదారులు కష్టాలు ఎదుర్కొంటున్నారు. కంకర రవాణా చేసే టిప్పర్లు, ట్రాక్టర్లు పరిమితికిమించి తరలిస్తూ తమ ఇష్టానుసారంగా వాహనాలను నడుపుతుండడంతో అందులో ఉన్న కంకర రహదారులపై పడి ప్రమాదాలకు దారితీసింది. రోడ్లపై కంకరను అలాగే వదిలేస్తుండడంతో రాకపోకలు సాగించే ద్విచక్ర, ఇతరత్రా వాహనాలుప్రమాదాలకు గురవుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు కంకర రవాణా చేసే వాహనదారులను హెచ్చరించి రహదారులపై కంకర పడకుండా చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

## మట్టి ఖర్చులకు ఆర్థికసాయం

**ఉదయగిరి మేజర్ న్యూస్** : మండలంలోని వెంకట్రావుపల్లి గ్రామానికి చెందిన గెట్టిబోయిన రమణయ్య విద హృదాఘాతంతో మృతిచెందడంతో నియోజకవర్గ టీడీపీ నాయకులు, కాకర్ల చారిటబుల్ ట్రస్టు అధినేత కాకర్ల సురేష్. శుక్రవారం తన ప్రతినిధులచే కుటుంబ సభ్యులకు మట్టి ఖర్చుల కోసం ఆర్థికసాయం అందజేశారు. రమణయ్య క టుంబాన్ని అన్నివిధాల ఆదుకొంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు గడ్డం నాయుడు. శ్రీరాములు, రామలక్ష్మి, ట్రస్టు ప్రతినిధులు జల్పాయాదవ్, తుమ్మల కిరణ్, హరీష్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

**జగనన్న భూ రక్షా -భూ సర్వే ను సక్రమంగా**

**నిర్వహించాలి-డీఎస్ఎల్ఓ జయరాజ్**



**కోట,మేజర్ న్యూస్** కోట మండలంలో జరుగుచున్న జగనన్న భూ రక్షా- భూ సర్వే ను సక్రమంగా నిర్వహించాలని డి ఎస్ ఎల్ ఓ జయరాజ్ అన్నారు. శుక్రవారం కోట మండలంలో సర్వే పూర్తిచేసి స్టోన్ ప్లాంటేషన్ జరుగుతున్న తిన్నెలపూడి, ఉత్తమ నెల్లూరు గ్రామాలను పరిశీలించారు. జగనన్న భూ రక్ష, భూ సర్వేలో భాగంగా మండలంలో ఎనిమిది గ్రామాలు ఎంపిక కాగా లక్ష్మ కండ్రిగ, నెల్లూరు పల్లి కొత్తపాలెం, తిన్నెలపూడి, ఉత్తమ నెల్లూరు గ్రామాలలో సర్వే పూర్తయిందని.. రుద్రవరం, మద్దాలి, కర్లపూడి, వంజి వాక గ్రామాలలో సర్వే జరుగుతున్నదని తెలిపారు.ఈ క్రమంలో స్టోన్ ప్లానిటేషన్ జరుగుచున్న గ్రామాలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో డి ఐ హరోం హర, మండల సర్వేయర్ రాంకుమార్ , మహేష్, గ్రామ సర్వేయర్లు పాల్గొన్నారు.

# హస్తకళల అభివృద్ధిపై ప్రశ్నించిన వేమిరెడ్డి



నెల్లూరు కలెక్టరేట్ (మేజర్ న్యూస్)రాజ్యసభ సభ్యులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు జిల్లా అధ్యక్షులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి రాజ్యసభలో హస్త కళల అభివృద్ధికి కేంద్రం చేపట్టిన పథకాలపై శుక్రవారం పలు ప్రశ్నలు లేవనెత్తారు. సమగ్ర హస్తకళల క్లస్టర్ అభివృద్ధి పథకం, జాతీయ హస్తకళల అభివృద్ధి కార్యక్రమంకి విరుద్ధంగా ఉన్న మాట వాస్తవమేనా,? ఒకవేళ రెండు పథకాలు డిజైన్ అభివృద్ధి, మార్కెటింగ్, సమాజిక భద్రత మొదలైన వాటికి సంబంధించినవి అయితే, దానికి గల కారణాలు ఏంటి?. ఎన్ హెచ్ డి పి తన వివిధ పరిధిలో నేత కార్మికులు మరియు చేతివృత్తుల వారికి ఏ మేరకు సహాయం చేస్తోంది?బీ పై పథకం కింద ఏవైనా రాష్ట్రాల జోక్యాలు ఉన్నాయా, ఉంటే వాటి వివరాలు తెలియజేయాలని కోరారు. గత ఐదేళ్లలో ఆంధ్రప్రదేశ్‌కు ఎన్ హెచ్ డి పి మరియు సిహెచ్ సిడిఎస్ కింద ప్రకటించిన, మంజూరు చేసిన, ఆమోదించిన, విడుదల చేసిన మరియు ఖర్చు చేసిన మొత్తం, సంవత్సరాల వారీగా తెలియజేయాలని కోరారు.

ఈ ప్రశ్నలకు కేంద్ర టెక్స్‌టైల్స్ శాఖ సహాయ మంత్రి శ్రీమతి దర్శన జర్‌దోష్ లిఖితపూర్వకంగా సమాధానమిచ్చారు.

జాతీయ హస్తకళా అభివృద్ధి కార్యక్రమం వ్యక్తిగత, చిన్న క్లస్టర్ల కళాకారులకు(1000 కళాకారుల లోపు) మద్దతిస్తుందన్నారు

# యువత టీడీపీకి మద్దతివ్వడం శుభపరిణామం : మాజీ ఎమ్మెల్యే



గూడూరు రూరల్ .మేజర్ న్యూస్. గూడూరు : రాష్ట్రంలో ప్రభుత్వ ఏర్పాటులో యువత అత్యధిక ప్రాధాన్యత కలిగి ఉంటారని, అలాంటి యువత తెలుగుదేశం పార్టీ వైపు మొగ్గుచూపడం శుభపరిణామమని మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ తెలిపారు. శుక్రవారం గూడూరు పట్టణంలోని టిడిపి కార్యాలయంలో మాయాబజార్ ప్రాంతానికి చెందిన సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో యువకులు తెలుగుదేశం పార్టీలో చేరారు.మాజీ ఎమ్మెల్యే వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలను నిలపాలన్నా, కూలదోయాలన్నా యువత చేతిలో ఉంటుందన్నారు. అలాంటి యువత పెద్ద సంఖ్యలో తెలుగుదేశం పార్టీలో చేరడం ఆనందంగా ఉందన్నారు. తెలుగుదేశం పార్టీ పాలనలో యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు కల్పించగలిగామన్నారు. పార్టీ అధికారంలోకి వస్తె యువతకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎం ఎస్ ఎం ఈ మెగా అవుట్ రీచ్ క్యాంప్.



నెల్లూరు మేజర్ న్యూస్: ఔత్సాహిక పారిశ్రామికవేత్తల కోసం ఎం ఎస్ ఎం ఈ అవుట్‌రీచ్ ప్రోగ్రాం నేడు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ కార్యాలయం నందు ఘనంగా జరిగింది . ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ హెడ్ జోగారావు మాట్లాడుతూ అన్ని బ్యాంకులు ఆర్థిక సాయం అందించడానికి ముందుకు వస్తున్నప్పటికీ వారిలో మా బ్యాంకు ఒక అడుగు ముందుకు వేసినట్లుగా తెలియజేశారు ముఖ్యంగా ఏపీఐఐసీ వారి ఎమ్మెస్ ఎం ఈ పార్కుల్లో పరిశ్రమల స్థాపించేటువంటి వ్యక్తులకు ఆర్థిక సహాయాన్ని అందించేందుకుగాను ప్రత్యేకంగా ఈ కార్యక్రమాన్ని ఇవాళ నిర్వహించినట్టు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఏపీ ఐఐసీ జోనల్ మేనేజర్ విజయ రత్నం మాట్లాడుతూ పాత లీజు విధానానికి స్వస్తి చెప్పి కొత్తగా అవుట్రైట్ సేల్ బేసిస్ ఓ ఆర్ ఎస్ బేసిస్ లో ప్లాట్లు భూ కేటాయింపు చేయడం జరుగుతుందని దీని ద్వారా ఎక్కువ మంది పరిశ్రమలు స్థాపిం చెందుకు ముందుకు వస్తున్నట్లుగా ఆయన అన్నారు ప్రతి పారిశ్రామిక పార్కులో 16.2% ఎస్సీలకు 6% ఎస్టిలకు ప్లాట్లు రిజర్వేషన్ చేసి ఉంటాయని తెలిపారు ఈ రోజున యూనియన్ బ్యాంక్ ఏర్పాటు చేసినటువంటి ఈ అవకాశాన్ని ఇప్పటికే ప్లాట్లు చేయబడినటువంటి పారిశ్రామికదారులు వినియోగించుకుని త్వరగా పరిశ్రమలు స్థాపించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఏపీ ఎస్ ఎఫ్ సి మేనేజర్ నాగ శేఖర్ మాట్లాడుతూ ఏపీ ఎస్ ఎఫ్ సి ద్వారా ఇప్పటికే ఏపీఐఐసి ప్లాట్లు కేటాయించినటువంటి పరిశ్రమలకు తాము ఆర్థిక చేయూతను అందిస్తున్నట్లుగాను అయితే వారికి కావాల్సిన వర్కింగ్ క్యాపిటల్ అసిస్టెన్స్ ఇచ్చుటకు యూనియన్ బ్యాంకు ముందుకు వచ్చినట్లయితే మరికొంత సౌకర్యవంతంగా ఉంటుందని ఆయన తెలియజేశారు ఇంకనూ ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ డిప్యూటీ డైరెక్టర్ షఫీ అహ్మద్ ఏపీ కెవిఐబి డిప్యూటీ డైరెక్టర్ ప్రసన్నలక్ష్మి ఏపీఐఐసీ డిప్యూటీ జోనల్ మేనేజర్ సురేష్ ,చీఫ్ మేనేజర్ యూనియన్ బ్యాంక్ అల్లా బక్ష్ నగరంలోని యూనియన్ బ్యాంకు మేనేజర్లు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు ఏపీ ఐఐసీ పారిశ్రామిక వాడల్లో భూమి కేటాయింపు చేయబడ్డ పారిశ్రామికవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఖలీల్ అహ్మద్ కు శుభాకాంక్షలు తెలియజేసిన ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి

**జిల్లా చరిత్రలోనే ఒక సంచలనం సృష్టించిన ముఖ్యమంత్రి**

**జగన్మోహన్ రెడ్డి**

**ముస్లింల పాలిట పక్షపాతి జగన్మోహన్ రెడ్డి**

నెల్లూరు మేజర్ న్యూస్: డిప్యూటీ మేయర్ ఖలీల్ అహ్మద్ ను సిటీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించడం హర్షనీయం.ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి యావత్తు ముస్లిం సామాజిక వర్గం తోడుగా నిలబడాలని ఇప్పటికీ ఎప్పటికీ ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీలకు అండగా నిలబడే ముఖ్యమంత్రి భారత దేశంలో



జగన్మోహన్ రెడ్డి ఒక్కడేనని ఖలీల్ అహ్మద్ ను అందరూ కలిసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ డిప్యూటీ మేయర్ ఖలీల్ అహ్మద్ గారికి నెల్లూరు ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు

# కార్యకర్తలకు అండగా ఉంటా.. నారా భువనేశ్వరి



కలువాయ మేజర్ న్యూస్ నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా నెల్లూరు జిల్లా వెంకటగిరి నియోజవర్గం కలువాయి గ్రామంలో నారా భువనేశ్వరి పర్యటించారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును తట్టుకోలేక టిడిపి కార్యకర్త బొలిగర్ల చెన్నయ్య గుండెపోటుతో మృతి చెందారు. నిజం గెలవాలి పరామర్శలు భాగంగా మృతుడు చెన్నయ్య కుటుంబ సభ్యులను భువనేశ్వరి పరామర్శించి ధైర్యం చెప్పారు.అనంతరం మాట్లాడుతూ టీడీపీ కార్యకర్తలు కుటుంబాలకు అండగా ఉంటామని తెలిపారు. అనంతరం చెన్నయ్య కుటుంబానికి మూడు లక్షల రూపాయల చెక్కును ఆర్థిక సహాయం అందజేశారు.ఆమెను చూడటానికి టిడిపి నాయకులు కార్యకర్తలు మండలం లోని మహిళలు భారీగా తరలివచ్చారు, వారికి భువనేశ్వరి అభివాదం చేశారు. కార్యక్రమంలో వెంకటగిరి మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ, సతీ మణి కురుగొండ్ల సంధ్య,, వేంకటగిరి ఎం ల్ ఏ ఆనం రాం నాయణారెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి బోలిగర్ల మస్తాన్ యాదవ్, మాజీ కేంద్ర మంత్రి పనబాక లక్ష్మి,మండల పార్టీ అధ్యక్షులు గోనుగుంట్ల వెంకటేశ్వర్లు నాయుడు, మండల పార్టీ నాయకులు, పాల్గొన్నారు

# విజయవంతంగా జయహో బీసీ కార్యక్రమం.



నాయుడుపేట (మేజర్ న్యూస్):నాయుడుపేట టౌన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కందల కృష్ణారెడ్డి, మరియు టౌన్ బీసీ సెల్ అధ్యక్షులు కాశీ నాగరాజు ఆధ్వర్యంలో నాయుడుపేట పట్టణంలోని గోమతి హెూటల్ పక్కన గల ఏవీఎస్ రెసిడెన్సి నందు జయహో బీసీ కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ బీసీల ప్రయోజనాలను కాపాడే ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ పార్లమెంటు సభ్యులు, సూళ్లూరుపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, మాజీ టీటీడీ బోర్డు మెంబర్ నెలవల సుబ్రహ్మణ్యం, తెలుగుదేశం పార్టీ జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు రుద్రకోటి సదాశివమ్, తెలుగుదేశం పార్టీ మాజీ జడ్పిటిసి సభ్యులు పేరంశెట్టి శ్రీరాంప్రసాద్, మాజీ వైస్ చైర్మన్ అతికాయల సుబ్రమణ్యం, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చిరువెళ్ల మునిరాజా, చిరువెళ్ల ముని ప్రకాష్, గుంటూరు లక్ష్మయ్య, దగ్గోలుసుబ్రమణ్యం,లోకనాథం, జూలపాటి మస్తాను, వినుకొండ ధనంజయ, ఎన్ వి ప్రసాద్ యాదవ్,అరిగుండం జయరామయ్య, నానాబాల సుబ్బారావు, నిత్య కృష్ణారెడ్డి, బిరదవాడ నారాయణ, మల్లాం రవి, ఇమ్మడిచెట్టి వెంకటేశ్వర్లు, షేక్ రెహమాన్,షేక్ ఖలీల్ ,షేక్ సులేమాన్ , కందుకూరు కిషోర్, షేక్ కరిముల్లా, తుపాకుల వంశీ, తుపాకుల చెంగయ్య, రామకృష్ణ సుకుమార్,మన్నూరు వెంకటేశు, మన్నూరు నరసింహులు, బాలాజీ మన్నూరు వంశీ, హైమావతి, రేవతి, పద్మమ్మ, పరిమళ, సునీత, లక్ష్మి, శోభ, సుజాత, రాజమ్మ, విజయలక్ష్మి, నాగరత్న, వాణి, అంకమ్మ, చెంగమ్మ, తదితరులు హాజరై ఈ సభను జయప్రదం చేశారు .